# అంబులెన్స్‌కు మరమ్మత్తులు

## సిరి న్యూస్ ఎఫెక్ట్




తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, ఫిబ్రవరి 25, 2026 | సంపుటి-2 సంచిక-67 పేజీలు-7


# బీసీ ఐక్యతే లక్ష్యం



- వ్యక్తిగత ఆధిపత్య ధోరణులు సరికావు
- ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి మద్దతిచ్చాం... ఇప్పుడు విభేదాలు ఎందుకు?
- ఇస్నాపూర్‌లో బీసీ చైర్మన్‌కు ఎంపీ, ఎమ్మెల్యేల సహకారం
- నీలం మధుపై కారికె సత్యనారాయణ ఘాటు విమర్శలు

ఇస్నాపూర్ రాజకీయ వాతావరణం వేడెక్కింది. బీసీ వర్గానికి చైర్మన్ పదవి రావడాన్ని కొందరు వ్యక్తిగత అసంతృప్తితో వివాదంగా మలుస్తున్నారని బీసీ సంక్షేమ సంగం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ పటాన్ చెరు ఇంచార్జి కారికె సత్యనారాయణ తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీసీ వర్గానికి చైర్మన్ పదవి రావడం సామూహిక పోరాట ఫలితమని స్పష్టం చేశారు. దీనిని వ్యక్తిగత ఆధిపత్యం కోల్పోయిన బాధతో విమర్శించడం బాధాకరమన్నారు. "నీవు ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు బీసీ నాయకులంతా నీ వెంటే నిలబడ్డారు. ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా మద్దతిచ్చాం. ఇప్పుడు నీ కుటుంబ సభ్యులకు పదవి రాకపోతే బీసీలకు అన్యాయం జరిగిందని చెప్పడం ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు. ఒక బీసీకి అవకాశం వస్తే అది మొత్తం బీసీ సమాజానికే వచ్చినట్టేనని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగత ఆశలు తీరకపోతే సమాజాన్ని ముందుకు పెట్టుకుని విమర్శలు చేయడం సరికాదన్నారు. డబ్బు, వ్యక్తిగత ప్రభావం, కుటుంబ ఆధారిత రాజకీయాలతో బీసీ సాధికారత సాధ్యం కాదని సత్యనారాయణ హెచ్చరించారు. ఒకే వ్యక్తి లేదా ఒకే కుటుంబం అన్ని పదవులు దక్కించుకోవాలనే ధోరణి బీసీ ఐక్యతకు ప్రమాదకరమన్నారు. బీసీ పేరు చెప్పుకుని వ్యక్తిగత ప్రయోజనాలు సాధించాలనే రాజకీయాలు ఇక నడవవని, బీసీ సమాజం చైతన్యంతో ఉందని వ్యాఖ్యానించారు. నిజంగా సామూహిక ప్రయోజనాల కోసం ఎవరు పనిచేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇస్నాపూర్ లో బీసీ చైర్మన్ కు అవకాశం కల్పించడంలో ఎంపీ, ఎమ్మెల్యేలు సహకరించారని తెలిపారు. దీనిని రాజకీయ పరిపక్వతగా చూడాలని, విభేదాలు రేకెత్తించడం బీసీ ఉద్యమానికి ద్రోహమని పేర్కొన్నారు.

-రామచంద్రపురం(సిరి న్యూస్)



## మా గ్రామాన్ని ప్రగతి పథంలో నడవడానికి సహకరించాలి

## భారీగా విదేశీ మద్యం లభ్యం





## నష్టపరిహారం పెంచాలి

- కలెక్టర్కు వినతిపత్రం
- అధికారుల నిర్లక్ష్యంపై బైపాస్ రోడ్డు రైతుల ఆగ్రహం



## ఆల్ ది బెస్ట్

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

## ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తికి సంజీవని వైద్యుల ఊపిరి...

- ప్రమాద స్థలంలోనే డాక్టర్ల చికిత్స...
- సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన డాక్టర్ కమల్ బృందం.....



# బీసీ ఐక్యతే లక్ష్యం

- వ్యక్తిగత ఆధిపత్య ధోరణులు సరికావు
- ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి మద్దతిచ్చాం... ఇప్పుడు విభేదాలు ఎందుకు?
- ఇస్నాపూర్‌లో బీసీ చైర్మన్‌కు ఎంపీ, ఎమ్మెల్యేల సహకారం
- నీలం మధుపై కారికే సత్యనారాయణ ఘాటు విమర్శలు



**రామచంద్రపురం(సిరి న్యూస్ 24):** ఇస్నాపూర్ రాజకీయ వాతావరణం వేడెక్కింది. బీసీ వర్గానికి చైర్మన్ పదవి రావదాన్ని కొందరు వ్యక్తిగత అసంతృప్తితో వివాదంగా మలుస్తున్నారని బీసీ సంక్షేమ సంగం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ పటాన్‌చెరు ఇంచార్జి కారికే సత్యనారాయణ తీవ్రంగా మండి పడ్డారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీసీ వర్గానికి చైర్మన్ పదవి రావడం సామూహిక పోరాట ఫలితమని స్పష్టం చేశారు. దీనిని వ్యక్తిగత ఆధిపత్యం కోల్పోయిన బాధతో విమర్శించడం బాధాకరమన్నారు. "నీవు ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు బీసీ నాయకులంతా నీ వెంటే నిలబడ్డారు. ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా మద్దతిచ్చాం. ఇప్పుడు నీ కుటుంబ సభ్యులకు పదవి రాకపోతే బీసీలకు అన్యాయం జరిగిందని చెప్పడం ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు. ఒక బీసీకి అవకాశం వస్తే అది మొత్తం బీసీ సమాజానికే వచ్చినట్టేనని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగత ఆశలు తీరకపోతే సమాజాన్ని ముందుకు పెట్టుకుని విమర్శలు చేయడం సరికాదన్నారు. డబ్బు, వ్యక్తిగత ప్రభావం, కుటుంబ ఆధారిత రాజకీయాలతో బీసీ సాధికారత సాధ్యం కాదని సత్యనారాయణ హెచ్చరించారు. ఒకే వ్యక్తి లేదా ఒకే కుటుంబం అన్ని పదవులు దక్కించుకోవాలనే ధోరణి బీసీ ఐక్యతకు ప్రమాదకరమన్నారు. బీసీ పేరు చెప్పుకుని వ్యక్తిగత ప్రయోజనాలు సాధించాలనే రాజకీయాలు ఇక నడవవని, బీసీ సమాజం చైతన్యంతో ఉందని వ్యాఖ్యానించారు. నిజంగా సామూహిక ప్రయోజనాల కోసం ఎవరు పనిచేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇస్నాపూర్‌లో బీసీ చైర్మన్‌కు అవకాశం కల్పించడంలో ఎంపీ, ఎమ్మెల్యేలు సహకరించారని తెలిపారు. దీనిని రాజకీయ పరిపక్వతగా చూడాలని, విభేదాలు రేకెత్తించడం బీసీ ఉద్యమానికి ద్రోహమని పేర్కొన్నారు. బీసీ నాయకత్వం బలపడాలంటే కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు ఐక్యత అవసరమని సమావేశంలో తీర్మానించారు. భవిష్యత్ రాజకీయ నిర్ణయాలు సామూహిక చర్చల ద్వారానే తీసుకోవాలని, వ్యక్తిగత ఆధిపత్య ధోరణులకు తావులేదని స్పష్టం చేశారు. బీసీలు ఏకమైతే కనీసం 50 శాతం రాజకీయ ప్రాతినిధ్యం సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి 42 శాతం ప్రాతినిధ్యం కల్పిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, ఆ నిర్ణయాన్ని కొందరు కోర్టుల్లో సవాలు చేసి అడ్డుకోవడం వెనుక రాజకీయ స్వార్థాలున్నాయని విమర్శించారు. గతంలో టీడీపీ హయాంలో నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందని, అదే స్ఫూర్తితో ప్రతి వర్గానికి తగిన న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహా, మల్లేష్, పకీరమ్మ, బాలరాజ్, రఫీక్, నహీం, రాంచందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌కు మరమ్మత్తులు

- సిరి న్యూస్ ఎఫెక్ట్



**గుమ్మడిదల, ఫిబ్రవరి 24 (సిరి న్యూస్):** ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ వాటి పరిష్కారానికి కట్టుబడి ఉన్న సిరి న్యూస్ దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన "ప్రాణాలు రక్షించలేని అంబులెన్స్ ఎందుకు?" అనే కథనం ప్రభావం చూపింది. ఆ కథనంపై స్పందించిన మున్సిపల్ అధికారులు గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో నిరుపయోగంగా ఉన్న అంబులెన్స్‌ను మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం తరలించారు. గత దాదాపు ఒక సంవత్సరంగా మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట అంబులెన్స్ నిరుపయోగంగా నిలిచి ఉండటం గమనార్హం. రోడ్డు పక్కన నిలిపివేయబడిన ఆ వాహనం దుమ్ము, ధూళితో కప్పబడి ఉంది. అత్యవసర సేవల కోసం వినియోగించాల్సిన అంబులెన్స్ నిర్వీర్యంగా ఉండటం స్థానిక ప్రజల్లో ఆందోళనకు కారణమైంది. ఈ నేపథ్యంలో సిరి న్యూస్ ప్రచురించిన కథనానికి స్పందించిన అధికారులు, వాహనాన్ని సాంకేతిక పరిశీలనకు పంపించి, అవసరమైన మరమ్మత్తులు చేపడతామని తెలిపారు. సుదీర్ఘకాలంగా వినియోగం లేకపోవడం వల్ల యాంత్రిక లోపాలు తలెత్తినట్లు అధికారులు వెల్లడించారు. మరమ్మత్తులు పూర్తయిన వెంటనే అంబులెన్స్‌ను మళ్లీ ప్రజా సేవలో ప్రవేశపెట్టనున్నట్లు వారు స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే బాధ్యతాయుత జర్నలిజం సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడుతుందనే విషయాన్ని సిరి దినపత్రిక మరొకసారి రుజువు చేసిందని గ్రామస్తులు వాపోయారు.


**త్వరలో ప్రజలకు అందుబాటులో అంబులెన్స్**
**మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**

ప్రస్తుతం నిరుపయోగంగా అంబులెన్స్ ఉండడం వలన తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన వెంటనే త్వరలో ప్రజలకు అందుబాటులోకి అంబులెన్స్ ను తీసుకువస్తామని గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ కుమార్ గౌడ్ తెలిపారు. పరిశ్రమల సహకారంతో అంబులెన్స్ నడిపే డ్రైవర్ కు వేతనాలు చెల్లించే విధంగా ప్రయత్నం చేసి ప్రజలకు త్వరలో అందుబాటులో వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తికి సంజీవని వైద్యుల ఊపిరి...

- ప్రమాద స్థలంలోనే డాక్టర్ల చికిత్స...
- సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన డాక్టర్ కమల్ బృందం.....






**రామాయంపేట, ఫిబ్రవరి 24 (సిరి న్యూస్)** అత్యవసర సమయాల్లో వైద్యం ఎంత విలువైనదో రామాయంపేటలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు మరోసారి నిరూపించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై, మృత్యువుతో పోరాడుతున్న ఒక వ్యక్తికి, ప్రమాద స్థలంలోనే అత్యవసర చికిత్స అందించి, ప్రాణాపాయం నుండి తప్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..... కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం ఇసన్నపల్లి గ్రామానికి చెందిన నరసయ్య (43) నిన్న రాత్రి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, వినాయక ఫంక్షన్ హాల్ సమీపంలో ట్రాక్టర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో ఉన్న బాధితుడిని చూసిన స్థానికులు వెంటనే స్థానిక సంజీవని ఆసుపత్రి వైద్యులకు సమాచారం అందించారు.

**యుద్ధ ప్రాతిపదికన స్పందించిన వైద్య బృందం**

సమాచారం అందిన వెంటనే డాక్టర్ కమల్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా, తన వైద్య బృందాన్ని అప్రమత్తం చేశారు. డ్యూటీ డాక్టర్ నాగరాజు చౌహాన్, అనెస్థీషియా అసిస్టెంట్ కళ్యాణ్, సిబ్బంది హుటాహుటిన ప్రమాదవ స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారు ఆసుపత్రికి చేరే వరకు క్షేమంగా ఉండే పరిస్థితి లేకపోవడంతో, ప్రమాద స్థలంలోనే బాధితుడికి అవసరమైన ప్రాథమిక చికిత్సను అందించారు. అనంతరం పోలీసుల సహకారంతో 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. రోగి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండటంతో, అత్యాధునిక ఈటీ ట్యూబ్ పరికరం ద్వారా కృత్రిమ శ్వాసను అందించి, గుండె, ఊపిరితిత్తుల పనితీరును సాధారణ స్థితికి తీసుకొచ్చారు.

**హెల్మెట్ ధరించాలని డాక్టర్ కమల్ విజ్ఞప్తి**

ఈ సందర్భంగా రామాయంపేట పట్టణములోని సంజీవని ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కమల్ , ఎండి మధునాల స్వామి గౌడ్ మాట్లాడుతూ.. "సకాలంలో సమాచారం అందడం వల్లే మేము ప్రాణాలను కాపాడగలిగాము. అయితే, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ ఉంటే ఇలాంటి ప్రమాదాల్లో తలకు తగిలే తీవ్రమైన గాయాల నుండి రక్షణ లభిస్తుంది. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలి" అని సూచించారు. ప్రస్తుతం బాధితుడిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. సమయానికి స్పందించి ప్రాణాలు కాపాడిన సంజీవని ఆసుపత్రి వైద్యులను స్థానికులు, బాధితుడి కుటుంబ సభ్యులు అభినందించారు.



# మీ ఆలోచనే మీకు పెట్టుబడి

▪ గీతంలో నిర్వహించిన ముఖాముఖిలో వజ్ర ఆటోమేషన్ పూర్వ సీఈవో వెల్లడి



**పటాన్ చెరు, ఫిబ్రవరి 24, (సిరి న్యూస్)** ఒక మంచి ఆవిష్కరణ లేదా ఆలోచననే నేడు పెట్టుబడిగా, లేదా మేధో మూలధనంగా పరిగణిస్తున్నారని వజ్ర ఆటోమేషన్ పూర్వ కార్య నిర్వహణాధికారి (సీఈవో) జె. శ్రీనివాసరావు చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఎలక్ట్రానిక్స్ ప్యాకేజింగ్ లో అధునాతన ధోరణులు' అనే అంశంపై ఆయన మంగళవారం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. వర్తమాన ఇంజనీర్లను ఆలోచింపజేసే, అంతర్దృష్టితో కూడిన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. ఆరెంజ్ ఎకానమీ అనే భావనను వివరిస్తూ, దీనిని సృజనాత్మకత, ఆలోచనలు ఆర్థిక విలువను ఉత్పత్తి చేసే ఒక పర్యావరణ వ్యవస్థగా శ్రీనివాసరావు అభివర్ణించారు. వయస్సు, అనుభవంపై ఆవిష్కరణ ఆధారపడి ఉండదని, ఆలోచనలను ఫలితాలుగా మార్చగల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆశాజనకమైన ఆలోచనలకు నిధులు సమకూర్చడానికి నేడు పెట్టుబడిదారులు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులు ఆయా సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, వారి భావనలను మెరుగుపరచడానికి అర్థవంతంగా సంభాషించాలని సూచించారు. దాదాపు సగం కంటే ఎక్కువ స్టార్టప్ లు విద్యా ప్రాంగణాల నుంచే ఉద్భవిస్తున్నాయని శ్రీనివాసరావు వెల్లడించారు. విద్యార్థి క్లబ్ లను ఏర్పాటు చేయడం, సహచరులతో సహకరించడం, జట్టు కృషిని స్వీకరించడం మంచిదన్నారు. ఏ వ్యక్తి ఒంటరిగా అన్ని రంగాలలో నైపుణ్యం సాధించలేడని ఆయన పునరుద్ఘాటించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక వాతావరణంలో విద్యార్థులు తక్షణమే స్పందించడం నేర్చుకోవాలని, నేటి ప్రపంచంలో ఒక దశాబ్దం కూడా చాలా ఎక్కువన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రాణించడం కోసం ఎన్పీటెల్ (ఎన్ పీ టీ ఈ ఎల్) వంటి వేదికలను ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. మానవ మెదడుకు పరిమితి ఉందంటూ, ఇది తరచుగా సృజనాత్మకత ఆలోచనను పరిమితం చేస్తుందని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. పలు వీడియో క్లిప్ లు, మన చుట్టూ నిత్యం జరిగే ఉదాహరణలతో కూడిన ఫోటోలను చూపుతూ, విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించాలని, వారు గమనించిన దాని వెనుక ఉన్న ఆలోచనలను వ్యక్తపరచమంటూ ప్రోత్సహించారు. విస్తృతంగా చదవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సహకార వాతావరణంలో మెదడు మరింత సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. సాంకేతిక మార్పును అందిపుచ్చు కోవడంలో విఫలమైతే, ఎందుకూ కొరగాకుండా పోతామని హెచ్చరించారు. మానవ మనుగడ, పురోగతి ఎలక్ట్రానిక్స్ పై ఎక్కువగా ఆధారపడి ఉందని, భవిష్యత్తు సాంకేతిక ఆవిష్కరణ నుంచి విడదీయరాదని శ్రీనివాసరావు స్పష్టీకరించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, ప్రొఫెసర్ సీహెచ్. సుమంత్ కుమార్, డాక్టర్ ఎన్. శ్యామ్ సుందర్ సాగర్ కన్వీనర్లుగా వ్యవహరించారు. ఈ ముఖాముఖిలో ఈఈసీఈ విద్యార్థులు పాల్గొని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ధోరణులపై ప్రశ్నలడిగి, వివరాలు తెలుసుకున్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లకు సన్మానం



**సదాశివపేట. ఫిబ్రవరి 24. (సిరిన్యూస్)** సర్దార్ వల్లభాయ్ పటేల్ గంజి మార్కెట్ వర్తక సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు నూతనంగా ఎన్నికైన సందర్భంగా సన్మానించడం జరిగింది. మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణకు మార్కెట్ కమిటీ అసోసియేషన్ సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్లు మాట్లాడుతూ మార్కెట్ గంజిలో సమస్య ఏదైనా ఉండి, తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త రమేష్, అధ్యక్షులు గుద్దేటి విశ్వేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ నిజాంపురం అశోక్, సెక్రెటరీ వెన్ను ప్రమోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఓదెల రవీందర్, కోశాధికారి తాటికొండ వైద్యనాథ్, కమిటీ మెంబర్లు కొత్త రమేష్, మాలే శ్రీనివాస్, బెజగం ఆంజనేయులు, ఓం ప్రకాష్ , అమ్రాది రాజప్ప, సత్యనారాయణ, తాటికొండ రాజయ్య, కాశీనాథు, బసెట్టి సిద్దన్న, సాయిరాం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొత్త లక్ష్మణ్, కొమ్మ రమేష్ పాల్గొన్నారు

# సమిష్టి సహకారంతో ఇంద్రేశంను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

• పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఫిబ్రవరి 24, (సిరి న్యూస్)** నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీని సమిష్టి సహకారం, సమన్వయంతో ఆదర్శంగా తీర్చిదిద్దుదామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరం బండ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశానికి మెదక్ ఎంపీ రఘు నందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిల తో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులుగా పని చేసే అవకాశం కొద్ది మందికే లభిస్తుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఐదేళ్లపాటు ప్రతి వార్డుని ఆదర్శంగా తీర్చిదిద్దు కోవాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఇంద్రేశం మున్సిపల్ అభివృద్ధికి ఇప్పటికే 15 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని, అతి త్వరలో వీటికి సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులను సైతం అభివృద్ధి పనులకు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఇంద్రేశం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం నూతన పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లొల్ల హరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం



**పెద్ద శంకరం పేట, ఫిబ్రవరి 24, (సిరి న్యూస్) :** మండల పరిధి లోని కమలాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో మంగళ వారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎం ఈ ఓ గా అవంతిక, హెడ్ మాస్టర్ గా శివ సాయి, టీచర్లు గా చరణ్, కృష్ణ, మహీంద్ర, ప్రేమ లత, సంధ్య, సుజన్, దీక్షిత, భాను శ్రీ లు వ్యవహరించారు. ఈ కార్య క్రమం స్కూల్ హెడ్ మాస్టర్ కే శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉమా ప్రసన్న, సుజీత్ కుమార్ ల పర్యవేక్షణ లో కొనసాగింది.

# ఆలయ అభివృద్ధిలో ఎల్లప్పుడు ముందుంటాను

• వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్



**సదాశివపేట. ఫిబ్రవరి 24. (సిరిన్యూస్)** హనుమాన్ నగర్ లోని వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది.కమిటీ సభ్యుల సమావేశంలో దేవాలయ అభివృద్ధి, దేవాలయ నిర్మాణంలో జరిగిన జమ,ఖర్చుల లెక్కలు. కమిటీ గురించి విషయాలపై చర్చించడం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమన్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుభద్రత పై ప్రత్యేక ద్రుష్టి

**ఝరాసంఘంమండలం{సిరిన్యూస్}**ఝరాసంఘం మండలంలో గల కుప్పానగర్ గ్రామ శివారులో సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ నారాయణ ఆధ్వర్యంలో వాహన తనిఖీ చేపట్టారు. SI మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదు మరియు సరియైన పత్రాలు తమ వెంట ఉండేవిధంగా చూసుకోవాలి. పత్రాలు సరిగ్గా చూపని యెడల వాహనని జాప్తు చేసి పోలీస్ స్టేషన్ కి తరలిస్తామని తెలిపారు.ఈ తనిఖీలలో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, వాహనాల పత్రాలు, నంబర్ ప్లేట్లు, డ్రంక్ అండ్ డ్రైవ్, మరియు అక్రమ రవాణాను నియంత్రించడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు వాహనాలు చోరీ కి గురి అవుతున్నందున తనిఖీలు ముమ్మరం చేస్తున్నామని కాబట్టి వాహనదారులు తమకు సహకరించాలని తెలిపారు. మీరు సరియైన పత్రాలు మీ వెంట ఉంటే మీరు దొడ్డి దారి గుండా తప్పించుకుని తిరిగే అవసరం ఉండదని, కాబట్టి మీరు అవసరమైన పత్రాలు మీ వెంటే ఉండేవిధంగా చూసుకోవాలి అని తెలిపారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# రెండేళ్లుగా నిలిచిన బోరు మళ్లీ ప్రారంభం



- **15వ వార్డ్ ప్రజలకు ఉపశమనం**

**గుమ్మడిదల, ఫిబ్రవరి 24 (సిరి న్యూస్ )** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో రెండు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న బోరు మోటర్‌ను నూతన కౌన్సిలర్ పొన్నాల ప్రమీల సంజీవరెడ్డి చొరవతో మళ్లీ వినియోగంలోకి తీసుకువచ్చారు. బోరు పనిచేయకపోవడంతో కాలనీవాసులు తీవ్ర మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. కౌన్సిలర్‌గా గెలుపొందిన అనంతరం స్థానికులు సమస్యను ఆమె దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఆమె మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ సహకారంతో మరమ్మతులు చేయించి బోరు మోటర్‌ను తిరిగి ప్రారంభించారు. ప్రస్తుతం బోరు మోటర్ సక్రమంగా పనిచేస్తుండడంతో కాలనీవాసులకు నీటి సమస్య నుంచి ఉపశమనం లభించింది. ప్రజల అవసరాలను అర్థం చేసుకొని వేగంగా స్పందించిన చైర్మన్ కుమార్ గౌడ్, కౌన్సిలర్ పొన్నాల ప్రమీల సంజీవరెడ్డి, యువ నాయకుడు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తుడుం రవి తదితరులకు కాలనీవాసులు అభినందనలు తెలిపారు.

**మౌలిక అవసరాలకు ప్రాధాన్యత**

ప్రజల మౌలిక అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని, ముఖ్యంగా తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కౌన్సిలర్ ప్రమీల సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకుడు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తుడుం రవి, నీరుడి రమేష్, డప్పు శ్రీనివాస్, పెంటయ్య, పోతరాజు సుదర్శన్, పల్లె రమేష్, ఎండి అజ్జు వార్డు నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మ్యానువల్‌కు మూత లేక ప్రమాదం



**గుమ్మడిదల, ఫిబ్రవరి 24 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం 7వ వార్డులో సీసీ రోడ్డు పక్కన ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మ్యానువల్‌కు మూత లేకపోవడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఈ మ్యానువల్‌పై మూత లేకపోవడంతో రాత్రి సమయంలో ఆ ప్రాంతం గుండా వెళ్లే ప్రజలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు వార్డు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపించారు. చిన్నారులు, వృద్ధులు ఈ మార్గం గుండా ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాల్సి వస్తోందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్ తక్షణమే చర్యలు తీసుకొని మూతలేని మ్యానువల్‌పై కొత్త మూత ఏర్పాటు చేసి ప్రమాదాన్ని నివారించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కానుకుంట గ్రామాభివృద్ధికి పరిశ్రమ ప్రోత్సాహం

- **గ్రామస్తులతో సమావేశమైన న్యూ లాండ్ పరిశ్రమ ప్రతినిధులు**




**గుమ్మడిదల, ఫిబ్రవరి 24 (సిరి న్యూస్):** మారుమూల గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిశ్రమ ప్రోత్సాహంతో మరింత అభివృద్ధిలోకి తీసుకుపోతామని న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామపంచాయతీ భవనంలో గ్రామ సర్పంచ్ పెంటారెడ్డి అధ్యక్షతన సోమవారం న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధిలు ఇందిర కుమార్, గజేందర్ తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతుల కోసం న్యూ ల్యాండ్ పరిశ్రమ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని గ్రామంలో రైతులకు వ్యవసాయ యంత్రాలను పరిశ్రమ తరపున ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఒక ఎకరంలో పండ్ల చెట్లు 100 నుండి 150 వరకు ఉచితంగా సరఫరా చేస్తామని తెలిపారు. రైతుల కోసం మామిడి, సపోటా, బత్తాయి వివిధ రకాల చెట్లను ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. మహిళా రైతుల కోసం 15 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆ సభ్యులకు పరిశ్రమ తరపున 50 వేల రూపాయలు లోన్ రూపంలో ఇస్తామని తెలిపారు. రైతులతో గ్రామ డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి రైతులకు మేలు జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంటేష్, నాగరాజు, ప్రభాకర్ గ్రామ నాయకులు కుమ్మరి వెంకటేష్, అంజాద్ ఖాన్, బాల్ రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, రమేష్, రైతులు యువకులు పాల్గొన్నారు.

# శివస్వాముల భక్తి పాదయాత్ర ప్రారంభం



**గుమ్మడిదల, ఫిబ్రవరి 24 (సిరి న్యూస్ ):** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పూజలు ఘనంగా పూర్తి చేసిన శివస్వాములు భక్తి శ్రద్ధలతో పాదయాత్రగా బయలుదేరారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామానికి చెందిన అనిల్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర మంగళవారం ప్రారంభమైనది. భక్తులు బొంతపల్లి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, హరహర మహాదేవ నినాదాల మధ్య యాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర యాదాద్రి భువనగిరి జిల్లా లోని ప్రసిద్ధ కొలనుపాక శ్రీ చండికాంబా సమేత సోమేశ్వర దేవాలయం వరకు కొనసాగుతుందని అనిల్ గురు స్వామి తెలిపారు. బొంతపల్లి, జిన్నారం ప్రాంతాలకు చెందిన శివస్వాములు పెద్ద సంఖ్యలో ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులతో, శివనామస్మరణలతో, భక్తి గీతాలాపనలతో యాత్ర ముందుకు సాగింది. ఈ పాదయాత్ర భక్తి, ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యానికి నిదర్శనంగా నిలుస్తోందని నిర్వాహకులు తెలిపారు. యాత్ర విజయవంతంగా పూర్తి కావాలని భక్తులు ప్రార్థనలు చేశారు.

### శ్రీ శ్రీ శ్రీ 108 శివయోగి శివచార్య మహస్వామి

# జన్మదినోత్సవ వేడుకల పత్రికవిష్కరణ



**సదాశివపేట. ఫిబ్రవరి 24. (సిరి న్యూస్)** సదాశివపేట మండలంలోని తంగేడుపల్లి గ్రామ శివారులో ఎంతో ఆహ్లాద వాతావరణంలో కొలువైన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీశ్రీ గురుగంగాధర మహాస్వామి ఆశ్రమ మఠఅధిపతి 108 శ్రీశ్రీ శ్రీ శివయోగి శివచార్య మహాస్వామి 31 వ జన్మదినోత్సవ వేడుకలు ఆదివారంనాడు సాయంత్రం 4 గం,లకు నిర్వహించే కార్యక్రమం యొక్క పత్రికవిష్కరణ కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివచార్య మహస్వామి,స్థానిక సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న,వీరశైవ సమాజ జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు, వీరశైవ సమాజం సభ్యులు ,సాద్భక్తుల చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం పూజ శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి అప్ప జన్మదినోత్సవం కార్యక్రమం సాయంత్రం 4 గం ఉంటుందని, కావున సద్భక్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పూజ అప్ప ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని ఆవనించారు. అనంతరం జన్మదినోత్సవ వేడుకల సవాస్థలం యొక్క భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.

# రేషన్ బియ్యం అంగన్వాడీ కేంద్రం పెన్షన్ ఇచ్చుటకు వినతి

**జిన్నారం పిబ్రవరి 24 (సిరి న్యూస్)** జిన్నారం మున్సిపాలిటీలోని ఇమామ్ నగర్ గ్రామంలో రేషన్ బియ్యం అంగన్వాడీ కేంద్రం పెన్షన్ ఇచ్చుటకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ కి వినతి పత్రం అందజేసిన జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి సోలక్ పల్లి లో రేషన్ బియ్యం అంగన్వాడీ కేంద్రం ఉన్నందున ఇక్కడికి రావడం చాలా ఇబ్బందిగా ఉంది వికలాంగులకు వృద్ధులకు గర్భిణి స్త్రీలకు సోలాకపల్లి రావడం చాలా అవస్థలు పడటం జరుగుతుంది గత ప్రభుత్వాలు మాటకే పరిమితం చేతలకు దూరం కావున మా ఇమామ్ నగర్ ప్రజలను దృష్టిలో పెట్టుకుని మా గ్రామంలో వసతులు ఉండే విధంగా కృషి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిరుడి బిక్షపతి, వర్ధం శివ, వరుపుల శివశంకర్ రెడ్డి సద్గురు పాల్గొన్నారు.

# ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- **పటాన్ చెరు పరిధిలో 8 పరీక్షా కేంద్రాలు**

**పటాన్ చెరు, పిబ్రవరి 24 (సిరి న్యూస్)** పటాన్ చెరు పరిధిలోని 8 ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు స్థానిక సి ఐ వినాయక్ రెడ్డి తెలిపారు. రేపటి నుండి అనగా ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో, పరీక్ష కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచకూడదని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటున్నదన్నారు. సెంటర్ల వద్ద గుంపులుగా తిరగడం నిషేధమన్నారు. ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఇతర ఎవరూ కూడా పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్ వినియోగించరాదన్నారు. పరీక్ష సమయాల్లో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలన్నారు. సిబ్బంది ఎగ్జామ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాలని, ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు, పరీక్ష అనంతరం పోస్టాఫీసు సేవలు కు తరలించే వరకు ఎస్కార్ట్ ఏర్పాటు చేసి భద్రత ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల లోపల ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉపయోగించరాదన్నారు.

# ఇస్నాపూర్ ఘటన దురదృష్టకరం

▪ సోషల్ మీడియా దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
▪ ఎంపీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం ఎంతవరకు సమంజసం...?
▪ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు



**రామాయంపేట, ఫిబ్రవరి 24 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలపై భారతీయ జనతా పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేయడం, దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం అత్యంత దురదృష్టకరం, బాధాకరమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు పేర్కొన్నారు. ఈ చర్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాత్రమే ఓటు**

ఇస్నాపూర్ చైర్మన్ ఎన్నికల్లో ఎంపీ రఘునందన్ రావు వ్యక్తిగతంగా ఎవరికి వ్యతిరేకంగా కాదు, కేవలం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాత్రమే ఓటు వేశారని రాగి రాములు స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ జాతీయ విధానం "కాంగ్రెస్ ముక్త భారత్" అని గుర్తుచేశారు. అదే విధానంలో భాగంగానే ఎంపీ ఓటు వేశారని తెలిపారు.

**బీసీలపై అన్యాయం అన్న ప్రచారం సిగ్గుచేటు**

సోషల్ మీడియా వేదికగా "బీసీలకు అన్యాయం చేశారు" అంటూ రఘునందన్ రావుపై ఆరోపణలు చేయడం అవగాహనలేని, దురుద్దేశపూరిత చర్యగా రాములు అభివర్ణించారు.ఇస్నాపూర్ ఎన్నికల్లో కూడా బీసీ వర్గానికి చెందిన యాదవ సామాజిక వర్గ అభ్యర్థికే ఓటు వేశారని, ఒక బీసీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడాన్ని బీసీ వ్యతిరేకంగా చిత్రీకరించడం సిగ్గుచేటు అని అన్నారు.

**ముదిరాజుల పక్షాన బీజేపీ ఎప్పుడూ ముందే**

గత అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి 8 ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గౌరవించిన పార్టీ బీజేపీనే అని రాగి రాములు గుర్తుచేశారు. సిద్దిపేట, దుబ్బాక, రామాయంపేట, మెదక్‌లలో జరిగిన ముదిరాజ్ మహాసభల్లో ఎంపీ రఘునందన్ రావు బీసీల్లో ముఖ్యంగా ముదిరాజులు ఎంత వెనుకబడి ఉన్నారో బహిరంగంగా ప్రస్తావించారని తెలిపారు. భవిష్యత్తులో ముదిరాజులు ఎంపీటీసీలు, సర్పంచులు, జెడ్పీటీసీలుగా ఎక్కువ సంఖ్యలో గెలవాలని ఆశించే నాయకుడు రఘునందన్ రావు అని స్పష్టం చేశారు.

**కుట్రతో బీజేపీ–ముదిరాజుల మధ్య చిచ్చు పెట్టే యత్నం**

ఇటీవలి కాలంలో ముదిరాజ్ సామాజిక వర్గం పెద్ద ఎత్తున బీజేపీని సమర్థిస్తూ సర్పంచ్, కౌన్సిలర్ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని తట్టుకోలేక కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి దుర్బుద్ధితో ఈ దుష్ప్రచారం చేస్తున్నాయని రాగి రాములు ఆరోపించారు. ఎంపీని అడ్డం పెట్టుకొని బీజేపీపై నిందలు వేయడం సరైన రాజకీయ పద్ధతి కాదన్నారు.

**బీజేపీ అండ మర్చిపోవద్దు**

మీరు గతంలో భారత రాష్ట్ర సమితిలో ఉన్నప్పుడు టికెట్ కోసం పోరాటం చేసి బయటకు వచ్చిన సందర్భంలో, బీజేపీ తరపున ఈటల రాజేందర్ పెద్దమనుషులను పంపి ఆహ్వానించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇబ్బందిలో ఉన్నప్పుడు బీజేపీ అండగా నిలిచిందని తెలిపారు.

**రాజకీయాల్లో ఆరోపణలు మానాలి**

రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు, దిష్టిబొమ్మల దగ్ధం, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం మంచి సంప్రదాయం కాదని అన్నారు. తప్పుడు మాటలతో ఒక వ్యక్తిని మాత్రమే కాదు, మొత్తం సామాజిక వర్గాన్ని ఇబ్బందుల్లో పడేస్తారని హెచ్చరించారు.

**కాంగ్రెస్‌కు వ్యతిరేక పోరాటమే బీజేపీ ధర్మం...**

బీజేపీకి మొదటి నుంచీ ప్రత్యర్థి పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ అని, ఆ పార్టీని ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించే ప్రసక్తే లేదన్నారు. అదే విధానంలో భాగంగానే ఎంపీ రఘునందన్ రావు ఓటు వేశారని, దీనికి వేరే దురుద్దేశాలు ఆపాదించడం అన్యాయమని స్పష్టం చేశారు.

**ముగింపు**

అనవసర రాద్ధాంతాలు సృష్టించి పార్టీని, ఎంపీని బదనాం చేయడం తగదని బీజేపీ హెచ్చరించింది. అవగాహన లేకుండా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ప్రచారం చేయడం మానుకోవాలని కోరింది. ఎంపీ రఘునందన్ రావుపై చేస్తున్న ఆరోపణలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని రాగి రాములు స్పష్టంగా తెలిపారు.

# అమ్మ ఆశీస్సులతో పట్టణ అభివృద్ధికి కృషి

▪ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్
▪ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ ను సన్మానించిన గౌడ సంఘం నేతలు



**మెదక్ ప్రతినిధి, పిబ్రవరి24(సిరి న్యూస్ )** శ్రీ మాత రేణుక ఎలమ్మ ఆశీస్సులతో పట్టణ అభివృద్ధి కి కృషి చేస్తానని మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో పురపాలక ఎన్నికలలో విజయం సాధించిన మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ దొంతి లక్ష్మి లను గౌడ సంఘం అధ్యక్షులు మంగ రమేష్ గౌడ్, ఆలయ అధ్యక్షులు అరేళ్ళ విద్యాదర్ గౌడ్ లు శ్రీ మాత రేణుక ఎల్లమ్మ ఆలయం లో శాలువ పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ నుండి రాజకీయంగా మొదటి సారి కౌన్సిలర్ గా పోటీ చేసి విజయం సాధించి మెదక్ పురపాలక వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం హర్షనీయం అని అభినందించారు. అనంతరం వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సుల తో పాటు స్థానిక ఎమ్మెల్యే సహాకారం తో పట్టణ అభివృద్ధి కి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఆలయ అధ్యక్షులు కొండన్ సురేందర్ గౌడ్, ఆలయ అర్చకులు, వెదవ్యాస్, సంఘం బాద్యులు మంగ అశోక్ గౌడ్,శంకర్ గౌడ్, గూడూరి ఆంజనేయులు గౌడ్, దయారా నర్సింలు గౌడ్,వెంకట్ గౌడ్, నాగరాజు గౌడ్, కొండల్ గౌడ్, విక్రమ్ గౌడ్, కుమార్ గౌడ్,సాయా గౌడ్ తదితరులు ఉన్నారు.

## రజకులపై దాడిచేసిన
# వారిని కఠినంగా శిక్షించాలి

• జిల్లా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారాం




**రామాయంపేట, ఫిబ్రవరి 24 (సిరి న్యూస్)** కుమ్మెర సంఘటనను మానవ హక్కుల కమిషన్ వెంటనే సుమోటగా కేసు నమోదు చేయాలనీ, కుమ్మెర గ్రామంలో రజకులపై దాడి చేసిన అగ్రకుల వ్యక్తులను ఎన్కౌంటర్ చేయాలనీ బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కొమ్మెర గ్రామంలోని మల్లన్న జాతరలో జరిగిన అగ్రకుల అహంకారుల దాడులను మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఖండిస్తుంది .ఏ యుగంలో ఉన్నాము.. ఒక్కసారి గుర్తుతెరిగి ముందుకు సాగాలని గంగారం కోరారు. ఈ అగ్రకుల దాడిని సభ్య సమాజం ఖండించాలని ,ఈ దాడిలో పసిపాప మరణించడం చాలా బాధాకరం... ఇటువంటివారిని ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు . ఈ విధంగా భవిష్యత్తులో అగ్రకులాల ఆగడాలు ఆపకపోతే తిరగబడక తప్పదు... బీసీలందరూ ఏకమైతే ఉద్యమం తప్పదు అన్నారు

# మూగజీవాల పట్ల దాతృత్వం చాటుకున్న మెదక్ డిపిఆర్ఓ



**మెదక్ ప్రతినిధి, పిబ్రవరి24(సిరి న్యూస్)** మెదక్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం స్టేడియం వద్ద క్రికెట్ ప్రాక్టీస్ నెట్ నందు దురదృష్టవశాత్తు చిక్కుకొని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న అడవి కుందేలు పిల్లను ఉదయం వాకింగ్ లో భాగంగా అటుగా నడిచి వెళ్తున్న డిపిఆర్ఓ రామచంద్ర రాజు, మెదక్ పశువర్ధక శాఖ డాక్టర్, ఎండి కాజా సలావిద్దీన్, ఏపీఆర్ఓ బాబు, గమనించడం జరిగింది .వెంటనే స్పందించిన డిపిఆర్ఓ చలించిన హృదయంతో మానవీయ కోణంలో వెంటనే దానిని రక్షించి మెదక్ పశువర్ధక డాక్టర్ వద్దకు తీసుకువెళ్లగా చికిత్స అందించడం జరిగింది. ప్రస్తుతం అది కోలుకున్నది.ఈ సందర్భంగా డిపిఆర్ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ పశుపక్షాదులు మూగజీవాలు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు.వేసవి తాపాన్ని తట్టుకోలేక తాగునీటి కోసం చెలిమలు, ఇండ్ల వద్ద కుళాయిలు గోలే లు వద్దకు జంతువులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు వాటికి ఎటువంటి హాని తలపెట్టకుండా ఉండాలన్నారు. మూగ జీవాలు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉంటే ఆ భగవంతుని కరుణాకటాక్షాలు మనకు సిద్ధిస్తాయని ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రతి ఒక్కరు మూగజీవాలను పరిరక్షించాలని చెప్పారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**రామాయంపేట, ఫిబ్రవరి 24 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాటు పూర్తి అయినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. రామాయంపేట పట్టణం లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను మంగళవారం నాడు ఇంటర్ పరీక్షల ఏర్పాట్ల కోసం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న 28 ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాటు అయినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు,త్రాగునీటి, విద్యుత్తు,మెడికల్ కిట్ అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షకు ముందు ,తర్వాత ప్రత్యేక పోలీస్ ఎస్కార్ట్ వాహనం ద్వారా పరీక్ష పేపర్లు తరలించాలన్నారు. విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలను చేరుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ రజనీ , కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివి



- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్
- లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందజేత

**మెదక్ ప్రతినిధి, పిబ్రవరి24(సిరి న్యూస్)** ఇందిరమ్మ రాజ్యంలోని తెలంగాణ ప్రభుత్వానికిఅభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హవెలి ఘనపూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీలేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. ఒకవైపు అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తూనే డెవలప్మెంట్ పై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలన లో రేషన్ కార్డు ఇవ్వలేని దుస్థితి ఉండేదని, తమ ప్రభుత్వంలో నిరంతర ప్రక్రియగా చేశామన్నారు. డ్వాక్రా మహిళలకు కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ద్వారా డబ్బులు ఆదా చేస్తున్నట్లు తెలిపారు.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద మెదక్ నియోజకవర్గం లో ఇప్పటివరకు దాదాపు రూ 5కోట్లు అందజేశామన్నారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.దేశంలో ఎక్కడ లేని విదంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. యాంత్రికరణ పథకం ద్వారా రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు అందజేసినట్లు తెలిపారుఅందజేశామన్నారు.ఒక్కొక్కటిగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఎడి విజయ నిర్మల హవెలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక, మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు అంజనేయులు గౌడ్, ఆవుల గోపాల్ రెడ్డి, సాన సత్యనారాయణ,శంకర్ గౌడ్, దాయర రవి, హాఫిజ్, నాగిరెడ్డి,అక్బర్, రామ్ చందర్, సాయిలు,దేమే యాదగిరి మెదక్ మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రీయ వ్యవసాయంపై రైతులు ముగ్గు చూపాలి

- రైతులకు సైన్సిస్టు డాక్టర్ ప్రతాప్ రెడ్డి అవగాహన

**మనోహరాబాద్, ఫిబ్రవరి 24. సిరి న్యూస్.** ప్రస్తుత పరిస్థితులలో సేంద్రియ వ్యవసాయం సాగుపై రైతులు ముగ్గుచూపాలని కెవికె పరిశోధన కేంద్రం సైంటిస్టు డా. ప్రతాప్ రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండల కేంద్రమైన మనోహరాబాద్, మండలంలోని కూచారం రైతువేదికలలో మండల వ్యవసాయ శాఖ అధికారిని స్రవంతి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పంటల సాగులో రసాయన ఎరువులను వాడకం తగ్గించి జీవన ఎరువులైన పి ఎస్ బి అజటో బాక్టర్, రైజోబియం వంటి ఇరువురు వాడుకోవాలని ఆయన సూచించారు. ఈ పద్ధతుల ద్వారా పంటల సాగు చేసినట్లయితే ఆరోగ్య పరిరక్షణ ఉంటుందన్నారు.వరి పంటను ఆశిస్తున్న చీడపీడలను ముందుగా గమనించి యాజమాన్య పద్ధతులను పాటించినట్లయితే అధిక దిగుబడును సాధించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు సచిన్, నరేందర్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.



# మా గ్రామాన్ని ప్రగతి పథంలో నడవడానికి సహకరించాలి



**శివంపేట ఫిబ్రవరి 24 ( సిరి న్యూస్)** శివంపేట మండల కేంద్రంలోని పెద్ద గొట్టిముక్ల గ్రామ సర్పంచ్ నవీన్ మరియు పాలకవర్గం సభ్యులు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిశారు. అనంతరం గ్రామ సర్పంచ్ నవీన్ జిల్లా కలెక్టర్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి పనులను కలెక్టర్ కు వినతి పత్రంలో అందజేశారు. వీలు చూసుకుని మా గ్రామానికి ఒకసారి సందర్శించండి అని కలెక్టర్ ను కోరారు. తప్పకుండా మీ గ్రామానికి వస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొట్టిముక్ల గ్రామఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు భేరి సాయికుమార్, కళ్ళ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ వారి సౌజన్యంతో
# రైతులకు అవగాహన సదస్సు



**వెల్దుర్తి ఫిబ్రవరి 24 (సిరి న్యూస్):** మంగళవారం వెల్దుర్తి మండలం రైతు వేదికలో ఆత్మ వారి సౌజన్యంతో (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ) సహచర అభ్యాసం శిక్షణ కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎఫ్ పీ ఓ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ రైతులకు నానో ఫర్టిలైజర్స్, నేచురల్ ఫామింగ్, బయోచార్, వరి లో వివిధ రకాల వంగడాల సాగులో మెలకువలు, సుస్థిర వ్యవసాయం సంబంధిత విషయాలలో వ్యవసాయ శాస్త్రవేత్తలు అయినటువంటి డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ ఎస్.కె గుప్తా రైతులకి సలహాలు సూచనలను శిక్షణ రూపంలో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ ,వ్యవసాయ విస్తరణ అధికారులు మజీద్ అలీ ,ఉత్తంకుమార్ చంద్రవేణి , సాయికిరణ్ మరియు సింధు తో పాటు ఎఫ్ పీ ఓ బాడీ డైరెక్టర్లు, మెంబర్లు ఆత్మ సిబ్బంది పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులకు శిక్షణ, సలహాలు సూచించి శిక్షణ పొందిన రైతులకి ఆత్మ వారి ఆధ్వర్యంలో శిక్షణ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

# అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్



**కొల్చారం ఫిబ్రవరి 24 (సిరి న్యూస్)** మండలంలోని పైతర శివారులోని మంజీరా నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని కొల్చారం పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ మహమ్మద్ మైనుద్దీన్ ట్రాక్టర్ ను స్టేషన్ కు తరలించి,కేసు నమోదు చేసి సీజ్ చేశారు.పైతర,తుక్కాపూర్ మంజీరా మంజీరా నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండడం,భూగర్భ జనాలు అడుగంటి తాయన్న సమీప గ్రామాల రైతులు ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.

# నష్టపరిహారం పెంచాలి



- కలెక్టర్కు వినతిపత్రం
- అధికారుల నిర్లక్ష్యంపై

బైపాస్ రోడ్డు రైతుల ఆగ్రహం

**రామాయంపేట, ఫిబ్రవరి 24 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణానికి చెందిన భూ నిర్వాసితులు (బైపాస్ బాధిత రైతులు)మంగళవారం కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిశారు. మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రామాయంపేటలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్న విషయం తెలిసిందే.. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు భూములు కోల్పోతున్న బాధితులకు రిజిస్ట్రేషన్ విలువను బట్టి మూడంతలు నష్టపరిహారం చెల్లించాల్సి ఉండగా, అధికారులు నిర్లక్ష్యం వహించారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 2019 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ విలువ గజం కు 5000 రూపాయలు ఉండగా, దాన్ని మూడంతలుగా 15 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా, కేవలం ఎనిమిది వందల రూపాయలకు గజం చెల్లించారని ఆధారాలతో సహా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం భూనిర్వాసితులకు వ్యవసాయం, వ్యవసాయేతర భూములకు సమానంగా గజం చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఏడవ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా ,గ్రామస్తులు దోమకొండ రాములు, మద్దేల రమేష్, ఎర్రం నాగరాజు, పటేరి రాము, కాముని శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా విదేశీ మద్యం లభ్యం



**నర్సాపూర్ ఫిబ్రవరి 24 సిటీ న్యూస్** మరిడి బయో మెడికల్ పరిశ్రమలో భారీగా విదేశీ మద్యంను మంగళవారం ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు ఈ సంఘటన మండలంలో తీవ్ర కలకలం సృష్టించడంతో పాటు ఈ మధ్యన చూసి ఎక్సైజ్ అధికారులు అవాక్కయ్యారు వివరాల్లోకి వెళితే నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామ శివారులో ఉన్న మరిడి బయో మెడికల్ పరిశ్రమలో భారీగా విదేశీ మద్యం ఉన్నట్లు ఎక్సైజ్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు పరిశ్రమపై దాడులు చేశారు.బయో మెడికల్ వ్యర్థాల శుద్ధి పరిశ్రమలో అక్రమంగా నిల్వ ఉంచిన 783 ఫుల్ బాటిల్స్ విదేశీ మద్యం లభించడంతో ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వీటి అంచనా సుమారుగా 40 లక్షల రూపాయలు ఉంటాయని అన్నారు బయో మెడికల్ వ్యర్థాల మధ్య విదేశీ మద్యం బాటిళ్లను దాచడం పలు అనుమానాలకు దారితీస్తున్నాయి విదేశీ బ్రాండ్ల కు చెందిన ఈ మద్యం ఇక్కడికి ఎలా వచ్చింది ఇక్కడ ఎందుకు పెట్టారు దీని వెనుక ఉన్నదెవరు. అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని మిగతా వివరాలు తెలియాల్సి ఉంది అని అధికారులు తెలిపారు.

# కౌన్సిలర్ ను సన్మానించిన ఉపాధ్యాయులు

- పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి
- కౌన్సిలర్ లక్ష్మి



**తూప్రాన్ ఫిబ్రవరి 24 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు నూతన కౌన్సిలర్ మునిరాతి లక్ష్మి మల్లేష్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూ ల్లో సందర్శించి అక్కడ ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకోని విద్యార్థిని విద్యార్థులకు విద్యా బోధించే విషయంలో ప్రైవేటు స్కూల్స్ ను మించి ఈసారి ఫలితా లు రావాలని అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలి పారు మహిళా ఉపాధ్యాయులకు విద్యార్థినిలకు బాత్ రూమ్ సౌకర్యాలు ఎప్పటికప్పు డు శుభ్రంగా ఉండేటట్టు ఏర్పాట్లను చేసుకోవాలని పాఠశాల హెడ్ మాస్టర్ నాగలతకు కౌన్సిలర్ లక్ష్మి సూచించారు మొదటిసారి స్కూల్ ను సందర్శించిన నూతన కౌన్సిలర్ లక్ష్మి మల్లేష్‌ను సన్మానించినా హెడ్ మాస్టర్ నాగలత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆల్ ది బెస్ట్

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ ప్రతినిధి, పిబ్రవరి 24(సిరి న్యూస్ )** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే మెదక్ జిల్లా విద్యార్థిని, విద్యార్థులకుఎమ్మెల్యే డాక్టర్ మేనంపల్లి రోహిత్ రావు ఆల్ ది బెస్ట్ చెప్పారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివినదాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు. మీ మంచి భవిష్యత్తుకి ఇంటర్ విద్య పునాదిలాంటిదని పరీక్షలు బాగా రాసి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు. మంచి ఉత్తీర్ణత సాధించి తల్లి తండ్రులకు,లెక్చరర్ లకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# హర్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పరీక్ష సామాగ్రి పంపిణీ





**శివంపేట్ ఫిబ్రవరి 24 ( సిరి న్యూస్)** శివంపేట మండల కేంద్రంలోని చిన్నగొట్టిముక్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు హర్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో విద్యుత్ శాఖ డి ఈ రాజ నర్స్ సహకారంతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సుమారుగా 40 మందికి పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్చా నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ట్రస్ట్ వారు విద్యా సామాగ్రి అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున వారికి ప్రత్యేక ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చా నాయక్, ఉపాధ్యాయులు ఇందుమతి, జి.వి సుబ్బారెడ్డి, రాజేందర్ రెడ్డి, నారాయణ గౌడ్, సత్యనారాయణ, సంధ్యారాణి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చండి గ్రామంలో మల్లన్న జాతర ఉత్సవాలు



**శివంపేట. ఫిబ్రవరి 24 ( సిరి న్యూస్ )** మెదక్ జిల్లా.శివంపేట మండలం,చండి గ్రామంలో ఆదివారం నుండి అంగరంగ వైభవంగా మల్లన్న జాతర ఉత్సవాలను ప్రతి ఏటా మాదిరిగా నిర్వహించే విధంగా ఈ సంవత్సరం కూడా ఘనంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమముల వివరాలు ఆదివారం రోజున గంగకు పోవుట, సోమవారం మల్లన్న కళ్యాణం, మంగళవారం నాగవెల్లి, బుధవారం ఎల్లమ్మ బోనాలు, ఒగ్గు కథలు ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు ఎంచర్ల మల్లేష్ యాదవ్, ఎంచర్ల ఆంజనేయులు యాదవ్, ఎంచెర్ల రాజశేఖర్ యాదవ్, అల్లం రమేష్ యాదవ్, రాజ్యం ఆంజనేయులు యాదవ్, చిందిగారి మల్లేష్ యాదవ్, అల్లం రమేష్ యాదవ్, ఎంచెర్ల రాములు, రాజ్యం నర్సింలు, రాజ్యం ఆంజనేయులు, రాజ్యం హనుమంతు యాదవ్,గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.